పామూరులో బాలోత్సవం

విశాలాంధ్ర-పామూరు: చిన్న పిల్లలు నుండే విజ్ఞానాన్ని పెంపొందించాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ టి చెన్నకృష్ణయ్య అన్నారు. ఆదివారం బాలోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సమ్మర్ క్యాంపులు పాల్గొనే విద్యార్థులకు పాటలు, డాన్స్, డ్రాఫ్టింగ్ ,బొమ్మలు వేయడం, సైన్స్, మ్యాథమెటిక్స్, మ్యాజిక్స్, కవితలు, కథలు, సైన్స్ తో సరదాలు, పేపర్ క్రాఫ్టింగ్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, లాంటివి ఐదు రోజులపాటు ఈనెల 4 నుండి 8వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులో నిర్వహించినట్లు సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు సయ్యద్ షమ్మీ ,బత్తుల పరిమళాదేవి వివరించారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బోరింగ్ బాగు చేయండి సారూ...

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్ 3వలైనులోని రామాలయం దగ్గర ఉన్న బోరింగ్ కొన్ని నెలలుగా పనిచేయడం లేదని వేసవికాలంలో నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా పట్టించు కోవడం లేదని బాగు చేయా లంటే మున్సిపల్ ఆఫీస్‌లో తగిన సామానులు లేవని చెపుతు న్నారని నివాసితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పబ్లిక్ టాప్ వాటర్ ద్వారా కూడా నీరు సరిగా రావడం లేదని రెండు రోజులకు ఒకసారి వచ్చే నీరు కూడా కరెంటు కోతలతో ఎప్పుడు వస్తాయో కూడ తెలియడం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చారు.

వలంటీర్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - తాళ్లూరు: అనారోగ్యంతో బాధపడుతూ ఎక్కడో 50 కిలోమీటర్ల దూరంలో వైద్యశాలలో చికిత్స పొందుతున్న వికలాంగునికి పెన్షన్ అందించి వాలంటీర్ తన సేవాభావాన్ని చాటు కుంది. మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడైన ఆంధ్రా చిన్న తిరుపాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలలో వైద్య సేవలు అందుకుంటున్నాడు. గ్రామ వాలంటీర్ ఇంద్రజ లక్కవరం గ్రామం నుండి ఒంగోలు రిమ్స్‌కు చేరుకుని అతనికి రావలసిన 3000 రూపాయల పెన్షన్ అందించి తన సేవాభావాన్ని చాటుకుంది. వాలంటరీ ఇంద్రజ చేసిన సేవలను పలువురు గ్రామస్తులు అభినందించారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర - టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో శివారులో పేకాడుదు పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని ఏడుగురిని అరెస్ట్ చేయడం జరిగింది దానికి ఎస్ఐ ఎస్.కె ఖాదర్ బాషా తెలిపిన వివరాలు మేరకు ఏడుగురు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 13965 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది వారిని సోమవారం కోర్టు గాజులు కలుస్తామని తెలిపారు. అదేవిధంగా వడ్డీ పాలెం లోని పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేయడం జరిగింది వారి వద్ద నుండి 6900 స్వాధీనం చేసుకోవటం జరిగిందని స్థానిక ఎస్సై తెలిపారు వీరిని కొట్టు కాదు అని అన్నారు

గుంటి గంగ దేవాలయ ఆదాయం రూ.15,454

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగక్షేత్రంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయ పూజారిణి విజయలక్ష్మి గుంటి గంగ మూలవిరాట్ ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, బంగారు ,వెండి ఆభరణాలతో, అందంగా అలంకరించారు. అనంతరం మండలం నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు దేవాలయంలో ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలు పర్యవేక్షించారు. 514 దర్శనం టికెట్లు, 10 వాహన పూజలు జరిగాయని, భక్తులు అమ్మవారికి 9 చీరలు, 7,814 రూపాయల విరాళాలు అందించారని 4 రూములకు గాను 1200 రూపాయలు ఆదాయం అదనంగా లభించిందని, మొత్తం మీద ఆదివారం ఒక రోజు ఆదాయం 15,454 రూపాయలని దేవాదాయ శాఖ సిబ్బంది తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాటు చేశారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి వాసవి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పురుషుల ఆశ్రమంలో ఆదివారం వడ్డేంపూడి శివారెడ్డి కుటుంబ సభ్యులతో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డం పూడి శివారెడ్డి మాట్లాడుతూ తన పెద్దమ్మ సాకం సుబ్బమ్మ సంవత్సరికం సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అనాథలకు వృద్ధులకు తన సహాయం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

రైలు ప్రమాదం దిగ్భ్రాంతికి గురి చేసింది

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని హను మంతుని పాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ అన్నారు.శనివారం వారు విలేకరులతో మాట్లా డుతూ ఈ రైలు ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలానే ప్రమాదంలో గాయపడిన బాధితులందరూ త్వరగా కోలుకోవాలని

ఎంపీపీ గాయం సావిత్రి

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ రైలు ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలానే ప్రమాదంలో గాయపడిన బాధితులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రైతన్న సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర- చీరాల రూరల్ : రైతన్నల సంక్షేమం తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యం అని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. పశువులకు పూజలు చేశారు. అనంతరం అరకు దున్ని పొలం పనులు ప్రారంభించారు. ట్రాక్టరు ఎక్కి పొలం దున్నే పనులలో పాలు పంచుకున్నారు. మాట్లాడుతూ తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఏరువాక పౌర్ణమి రోజున రైతులు ఆనందోత్సాహాలతో పొలం పనులు ప్రారంభించే వేడుకలలో పాల్గొన్నట్లు తెలిపారు. మినీ మహానాడు లో విడుదల చేసిన తెదేపా మ్యానిఫెస్టోలో రైతుల కోసం ప్రత్యేక పథకాలు రూపొందించి వారి అభ్యున్నతి కోసం కట్టుబడిన పార్టీ తెదేపా అని అన్నారు. వర్షాలు సక్రమంగా పడి రైతులు మంచి దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా

- రహస్య ప్రదేశాల్లో ఇసుక అక్రమ దంపులు
- ట్రక్కు రూ.7వేలు పైమాటే
- సాధారణ ఇసుక తవ్వకాలకు అనుమతి నిల్
- కానీ సాధారణ ఇసుక రవాణా ప్రతి రోజూ ఫుల్
- పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు
- వాగుల్లో ఇసుకను తోడేస్తున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - పీసీపల్లి : ఇసుక కొందరికి కాసుల వర్షం కురిపిస్తుంది దొరికినంత ఇసుకను దోచుకోవాలన్న ఆలోచనతో అక్రమార్కులు చెలరేగి పోతున్నారు. ఇంతవరకు అసలు ఇసుక రీచ్ లేని చోట్ల నుండి కూడా జెసిబిల సహాయంతో ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఏదో ఒక అనుమతి సాధించి దాని పేరుతో వందలకొద్దీ ట్రాక్టర్లు ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్లా ఇదే పరిస్థితి. మండల పరిధిలోని సహజవనరులు, పట్టా భూములు, ప్రభుత్వభూముల్లో అత్యధిక భాగం ఇసుక భూములే ఈ ప్రాంతాలలో అటు ప్రభుత్వ భూములు, పట్టా భూములలో సాధారణ ఇసుక తవ్వకాలు రవాణాకు ఎవరికీ అనుమతులు లేవు కానీ కొందరు అక్రమార్కులు ప్రభుత్వభూముల్లో ఇసుక రవాణా చేస్తూ మరికొందరు ఏకంగా పట్టాభూములలో సైతం అక్రమ ఇసుక తవ్వకాల రవాణాకు తెగబడుతున్నారు. దీనిపై స్పందిం చాల్సిన అధికారులు మౌనం వహించడం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పాలేటిపల్లి రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో పెద అలవలపాడు సమీపంలోని పాలేటిగంగ ప్రాంతంలో అంతేకాకుండా పోతవరం, మారెళ్ళ, చెర్లోపల్లి, తలకొండపాడు, ముద్దపాడు, సంగమేశ్వరం, పెద్దవరిమడుగు, నేరేడుపల్లి, మురుగమ్మి తదితర ప్రాంతాలలో ఇసుకను అక్రమంగా వాగుల నుండి జెసిబిల సహాయంతో ట్రాక్టర్ ల ద్వారా కొందరు అక్రమార్కులు ఇసుకను బొక్కేస్తూ అందినకాడికి వెనకేసు కుంటున్నారు. అసలే ఇసుక ధరలు ఎగిసిపడుతుండడంతో ట్రక్కు నాలుగు వేలకుపైనే ఉండటంతో దీన్ని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకునేందుకు కొంతమంది దళారులు ఆయా ప్రాంతాల్లో ఉన్న అధికారులను ప్రలోభపరుచుకుని దొంగచాటుగా ఇసుకను తరలిస్తూ దోచుకుంటున్నారు.

అనుమతి ఇలా...

గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఇసుక అధికారక రీచ్‌లు ఉన్న ప్రాంతంలోనే పనిచేసే తహసిల్దార్ల అనుమతి ఉంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుకను తరలించవచ్చు అయితే ఇంటి యజమాని నిర్మించుకుంటున్న నివాసం ఫోటో ఇంటి ప్లాన్‌తో మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే, ఆఇంటిని అధికారులు పరిశీలించిన తర్వాత సంబంధిత అధికారులు అనుమతులు ఇస్తారు అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ గనుల శాఖ కార్యాలయంలోసైతం దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుంది అనంతరం లారీ ఇసుకకు డీడీలు తీస్తే నేరుగా నిర్మాణం చేసే ప్రాంతానికి లారీలో ఇసుక చేరుకుంటుంది. కానీ కొందరు అక్రమార్కులు ఇవేమీ చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రభుత్వ భూముల్లో, పట్టా భూముల్లో జెసిబిల సహాయంతో ఇసుకను అక్రమంగా తోడేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు.

అక్రమ వ్యాపారంలో మారిన వ్యక్తులు

ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా ఇసుక అక్రమ రవాణా ఆగలేదు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసు కుంటున్నామని తెలుపుతున్నా ఆచరణలో మాత్రం అమలు కాలేదు. అధికారం మారిన తర్వాత అధికారపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఇసుక అక్రమ వ్యాపారం భారీగా చేస్తున్నారు. ప్రస్తుతం కూడా ఇసుక ధరను విపరీతంగా పెంచి విక్రయిస్తున్నారు.ఈ అక్రమ వ్యాపారం భారీ స్థాయిలో జరుగుతుంది. కొన్నిచోట్ల అక్రమార్కులు భారీ స్థాయిలో ఇసుకను గ్రామ సమీప ప్రాంతాల్లో నిల్వచేసి ఉంచినట్లు సమాచారం.

భారీ స్థాయిలో ఇసుక నిల్వలు

మండలంలోని పలు రహస్య ప్రాంతాల్లో ఇసుక దందా అక్రమార్కులు భారీ స్థాయిలో నిల్వ ఉంచినట్లు సమాచారం. ఇసుక రేట్లు అమాంతం పెరిగి పోవడంతో రాబోయే కాలంలో ఇసుకతో అవసరం చాలా ఉంటుందని గుర్తించిన అక్రమార్కులు రహస్య ప్రదేశాల్లో భారీగా ఇసుకను డంపింగ్ చేసినట్లు మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు.

ధరలు రెట్టింపు...

ఇసుక ట్రాక్టర్ రూ6 వేల నుండి రూ 7 వేల లోపు వసూలు చేస్తున్నారు. నిర్మాణాల ప్లాస్టింగ్ కు వినియోగించే తెల్లఇసుక ధరలు 8 వేల పైబడి విక్రయిస్తున్నారు. పాలేరు వాగులో ఇసుక రీచ్ లేకపోవడం అక్రమార్కులకు ఒక వరంగా మారింది. పోలేరువాగులోని పాలేటిగంగ,పెద అలవలపాడు, పాలేటిపల్లి రిజర్వాయర్, సంగమేశ్వరం కేంద్రాలుగా ఇసుకను తరలిస్తున్నారు. పాలేరు వాగుల్లో జెసిబిలు ఏర్పాటు చేసుకుని ఇసుకను ట్రాక్టర్, టిప్పర్ల సహాయంతో లోడింగ్ చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ఇసుకను కనిగిరి పరిసర ప్రాంతాలలో, ఇతర ప్రాంతాలకు రోజుకు ఎంతోకొంతమేర తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు బొక్కేస్తున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

ఇదిలా ఉండగా జోరుగా ఇసుక అక్రమ రవాణా వ్యాపారం జరుగుతున్నా అరికట్టాల్సిన మైనింగ్, రెవెన్యూ, శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇసుక అక్రమ వ్యాపారుల నుండి నెల మామూళ్లు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పాలేటిరిజర్వాయర్, పాలేటి గంగ, తదితర ప్రాంతాలలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు ఆరోపిస్తున్నారు.

చిల్ల చెట్లతో కూచించుకుపోయిన రహదారులు

వాహనచోదకుల ఇక్కట్లు

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారుల కు ఇరువైపు ల చిల్ల చెట్లు తో కూచించకపోవడంతో వాహన చోదకులు పాదాచార్యులు ఇబ్బందులు గురవుతున్నారు కొనకనమిట్ల నుంచి కాట్ర గుంటకు వెళ్లే రహదారి కి ఇరువైపులా చిల్ల చెర్ల చెట్లతో కూచించుగా పోయాయి మునగపాడు నుంచి ముమ్మాయి పాలెం వెళ్లే రహదారి మునగపాడు నుంచి వెలిగండ్ల కు వెళ్లే రహదారి కొనకనమిట్ల నుంచి సిద్ధారం మీదుగా పెదారికట్లకు వెళ్లే రహదారి చౌటపల్లి నుంచి వద్దిమడుగు వెళ్లే రహదారుల కు ఇరువైపులా చిల్లచట్లతో కూచించుకుపోవడంతో వాహన చోదకులు పాదాచార్యులు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ఎదురొచ్చే వాహనం కూడా కానరాక ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు పాదాచార్యులు కూడా ముఖము కళ్ళకు తగిలిన సంఘటన లేకపోలేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రహదారులకు ఇరువైపులు ఉన్న చెర్ల చెట్లను తొలగించాలని వాహన చోదకులు పాదాచార్యులు ప్రజలు కోరుచున్నారు.

దర్శి తహసీల్దార్ బదిలీని ఖండించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర - దర్శి: దర్శి ఎమ్మార్వో శ్రావణ కుమారుని బదిలీ చేయటం దర్శి మండల ప్రజలు చర్చించుకోవడం జరిగినది కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి అన్నారు తహసిల్దార్ వచ్చి 8 నెలలు కూడా కాలేదని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆయన పదవీకాలంలో ఆరుగురు తాసిల్దారులను బదిలీ చేయించారని అన్నారు ప్రజా మన్ననలను పొందిన తాసిల్దార్ ను బదిలీ చేయడం బాధాకరమని ప్రజలకు అందుబాటులో ఉండి వారి యొక్క పనులు చేసి పెట్టి విద్యార్థులకు సర్టిఫికెట్లను వెంటనే మంజూరు చేసిన ఘన చరిత్ర శ్రవణ్ కుమార్ ఎమ్మార్వోకి ఉందని అన్నారు ప్రజలు నియోజకవర్గంలో పనిచేస్తున్న మంచి అధికారులను చేయడం ఆంతర్యం ఏమిటో అని అన్నారు.రైతులు పక్షాన ఉండి కరెంటు ట్రాన్స్ఫారంలో సీరియల్ ప్రకారము ఇవ్వాలని చెప్పినటువంటి నిజాయితీగల కరెంట్ డిఇ గతంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరియు మనదర్శి శాసనసభ్యులు ఒత్తిడి తెస్తున్నారని మంచి అధికారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు నిజాయితీగల అధికారులను వారి మాట వినలేదని ఉద్దేశంతో ట్రాన్స్ఫర్లు చేస్తూ మరి వారి యొక్క సొంత పనులకు ఉపయోగించు కునేటట్టుగా అధికారంలోస్తుంటే ఈ యొక్క పరిపాలల్లో సామాన్య ప్రజలకు సేవ చేసే అధికారులు దక్కరని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం ప్రజలకు సేవ చేసే భాగ్యం అధికారులు కనిపించే టట్లుగా ప్రజాప్రతిలో ఉండాలి కానీ సొంత పనులు కోసం అధికారులు ఉపయోగించుకోవడం మంచి పద్ధతి కాదు తగిన సమయంలో మీకు బుద్ధి చెప్తారు అని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గేదెల దొంగల అరెస్ట్

సీఐ ఎస్సైలను అభినందించిన డీఎస్పీ

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: హెచ్ఎం పాడు మండలంలోని వేమలపాడులో గేదెలను దొంగిలించిన నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు కనిగిరి డీఎస్పీ రామరాజు శనివారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల మేరకు హనుమంతునిపాడు మండల పరిధిలోని వేములపాడు గ్రామానికి చెందిన మాలపాటి రామిరెడ్డికి చెందిన నాలుగు గేదెలు గత నెల 26వ తేదీ నుంచి కనపడక పోవడంతో 29వ తేదీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వెంటనే కేసు నమోదు చేసినఎస్సై.జి.కృష్ణపావని దర్యాప్తు చేపట్టారు. కొనకనమిట్ల మండల పరిధిలోని సిద్ధవరం గ్రామానికి చెందిన యాసారపు శీను తండ్రి నాగయ్య, యాసారపు నరసింహా, తండ్రి నాగయ్య,యాల్లం గోవిందయ్య, మిట్టపల్లి సుభాన్ లు గేదెలను దొంగిలిచ్చినట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. గేదెలతో పాటు వారి వద్దనున్న రూ.40 వేల రూపాయలు డబ్బులు, మరియు గేదెల అపాహరణకు వాడిన మినీ వాహనాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టులో హాజరు పరిశీ గేదెలను యజమానికి అప్పగించినట్లు తెలిపారు.కేసును త్వరితగతిన చేదించిన సీఐ శివరామకృష్ణారెడ్డిని,ఎస్సై.జి. కృష్ణపావనిని డీఎస్పీ రామరాజు అభినందించారు.

పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలి

దర్శి మాజీ ఎమ్మెల్యే నారాసెట్టి పాపారావు

విశాలాంధ్ర - ముండ్లమూరు : వర్షాలు సకాలంలో పడి పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు హాజరైనారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమిలో ఎద్దులతో అరక కట్టి నాగలితో మేడి పట్టి దుక్కి దున్నారు. రైతులకు ఆరాధ్యమైన నాగలి, గొర్రు, కాడిని పూజించి ఏరువాక సాగించారు. టిడిపి అధికారంలోకి వస్తే రైతుకు ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి పాటుపడ తామన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా టిడిపి మేనిఫెస్టో రైతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మాజీ ఎంపీపీ మండలపు వెంకటరావు మాట్లాడుతూ రైతు రాజ్యమే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. నాగలితో దుక్కు దున్ని తగిన ఫలితం రావాలని పేర్కొన్నారు. దర్శి నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు మాట్లాడుతూ రైతులందరికీ సకాలంలో వర్షాలు పడి వాతావరణం అనుకూలించి మంచి పంటలు దిగుబడి రావాలని ఆకాంక్షించారు రైతులు పది కాలాలపాటు పచ్చగా ఉండాలని అన్నారు. మాజీ ఎంపీపీ కోడిగం మస్తాన్, దొనకొండ మాజీ ఎంపీపీ నాగులపాటి శివ కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి కొక్కెర నాగరాజు, దర్శి మండల టిడిపి మాజీ అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వర్లు, మండల టిడిపి ఉపాధ్యక్షులు గుద్దేటి నారా, సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి సుంకర రాఘవరెడ్డి, శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, మాజీ సర్పంచ్, చావ బ్రహ్మయ్య, బద్రి గోపాల్ రెడ్డి, చాగంటి రాంబాబు, కాటూరి గురవయ్య, మేదరమెట్ల రాంబాబు, ఓబుల్ రెడ్డి, తాతపూడి తెల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సేవలను వినియోగించుకోవాలి

- ఎస్సై డి.రాజారావు

విశాలాంధ్ర - పొన్నలూరు : గ్రామాల్లో ప్రజలు పోలీస్ సేవలను వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై డి రాజారావు తెలిపారు. ప్రజలు పోలీస్ సేవలను అవగాహన పరుచుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత వేసవికాలం దృశ్య గ్రామాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయాలలో ఆరుబయట మేడపైన నిద్రించేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలకు తెలియజేశారు. ఇళ్లకు తాళాలు పటిష్టంగా ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి సమయంలో ఆరు బయట నిద్రించే మహిళలు విలువైన బంగారు ఆభరణాలు ఒంటిపై ధరించి నిద్రించకూడదని అన్నారు. ముఖ్యంగా ఇంటి నుండి విహారయాత్రలకు వివాహ శుభకార్యాలకు బంధువుల ఊర్లకు వెళ్లేవారు ముందుగా పోలీసులకు తెలియపరచాలని అన్నారు. అదేవిధంగా విలువైన వస్తువులు బ్యాంకులో లాకర్స్ నందు భద్రపరుచుకోవాలని కోరారు. ముఖ్య ంగా మండలంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు నిషేధిత పదార్థాలైన సారా అమ్మకాలు గంజాయి తయారీ లాంటి దుశ్చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందిం చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఎవరైనా అను మానత వ్యక్తులు తిరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక ఎస్సై మొబైల్ నెంబర్ 91211 02207కు లేదా 100 కి సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

తహసీల్దార్ శ్రావణ కుమారుకు ఘనసన్మానం

విశాలాంధ్ర - దర్శి: తహసీల్దార్‌గా మామిళ్ల మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్ పనిచేశారు వారి కాలంలో ప్రజలకు చేసిన సేవలను ప్రజా మనలను పొందిన తహసీల్దార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. బదిలీపై కంభం వెళు తున్న తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌కు ఆదివారం స్థానిక గణేష్ గెస్ట్ హౌస్‌లో కార్యాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు ఘన సన్మానం చేశారు. వీఆర్వో సంఘం నాయకులు ఆర్ శ్రీని వాసరావు మాదాసు మురళీలు మాట్లాడుతూ తహసీల్దార్ వద్ద పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ శ్రావణ్ కుమార్ తహ సీల్దార్‌తో పనిచేయడం ఎంతో అనుభూతినిచ్చిందని ప్రజలకు సకాలంలో పనులు చేయగలిగామని అన్నారు ఇలాంటి తహసీల్దారులను ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. అనంతరం విఆర్ఓ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కుటుంబ సభ్యులకు ఘనంగా సన్మానించారు. దృశ్యాలువలు పూల మాలలు బొకేలతో విఆర్వోలు తాసిల్దార్ని కలిశారు అవకాశం ఉంటే మరో మారు దర్శి తహసీల్దారులను పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంఘం అధ్యక్షులు మాల్యాద్రి జయ కాల్ రెడ్డి షాన్ భాష పాల్గొన్నారు.

ఐసీటీ కంప్యూటర్స్ 16వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి పట్టణం శిద్దావారి వీధిలలోని ఐసీటీ కంప్యూటర్స్ 16 వ వార్షికోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ చేసిన నృత్య ప్రదర్శన కార్యక్రమం లో పాల్గొన్న తల్లిదండ్రులకు ఎంతో ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చీమకుర్తిలో ఐసీటీ కంప్యూటర్స్ సంస్థను ఏర్పాటు చేసి లాభా పేక్ష లేకుండా విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పించడం ఆనందదాయక మని అన్నారు. మున్సిపాల్ మాజీ ఛైర్మన్ కొత్రపు రాఘవరావు, గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ అడ్వైజర్ ముత్యాల ప్రసాద్,మారిశెట్టి చంద్రశేఖర్,అంబటి వీరారెడ్డి, వెల్లంపల్లి రంగారావు పాలడు గు రాజా, హాకీ క్లబ్ వెంకట్రావు, రౌతు కృష్ణ, పాలడుగు సత్య నారాయణ, 99 టీమ్ సభ్యులు ఫణీంద్ర పాల్గొన్నారు.

జన్ బాగిదారి సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న జన శిక్షణ సంస్థ నిర్వహణలో జన్ బాగిదారి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉప్పుగుండూరులో జేఎస్ఎస్ బోర్డు మెంబర్ తెలగతోటి శామ్యూల్ ఆధ్వర్యంలో రోజు స్టడీ సర్కిల్ విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ మెయిన్ రోడ్డు అంబేద్కర్ నగర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తెలగతోటి శామ్యూల్ మాట్లాడుతూ జి20 సదస్సు నిర్వహణలో భాగంగా భారత ప్రభుత్వం ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు భవిష్యత్ తరాల కోసం భూమి మీద ఉన్న మానవజాతి సురక్షితంగా ఆరోగ్యంగా సంతోషంగా ఒకే కుటుంబంలో జీవించడం కోసం ప్రతి పౌరుడు పాటుపడాలన్నారు జన శిక్షణ సంస్థ డైరెక్టర్ కె శ్యామ్ సునీల్ మాట్లాడుతూ జెన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన సదస్సులు రంగోలి కార్యక్రమాలు మొక్కలు నాటడం పోటీలు యోగ పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు కార్యక్రమంలో జనశిక్షణా సంస్థ ప్రోగ్రాం అధికారి డి రాజేంద్రప్రసాద్ ఏపీవో ఎం హరికృష్ణ రాజు మేనేజర్ ఎం వెంకటేశ్వర్ రెడ్డి రోజ్ స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 1077 / 2019

Between :
UCO BANK, Ongole Branch, Kurnool Road, Ongole,Prakasam Dist - 523 002. Rep. by its Senior Manager. ...APPLICANT

And

M/s. Evergreen Home Appliance, rep. by its Prop.Shaik Mohaboob Basha & Others. ...DEFENDANTS

To:
D-1: M/s. Evergreen Home Appliance, rep. by its Prop., Shaik Mohaboob Basha, S/o. Khajamiya, R/o.Shop No.34, Sai Surya Complex, Old Mastan Centre, Ongole.
D-2:Shaik Mohaboob Basha, S/o. Khajamiya, R/o.Dr.No.47-1-51, Phakeerpalem, Ongole, Prakasam Dist.,Guarantor.
D-3: Shaik Mohammad Basha, S/o. Khadar Bude Saheb,R/o.Dr.No.37-1-162, Rickshaw Bazar, Islampeta, Ongole.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

రైతులు సుభిక్షంగా ఉండాలి

విశాలాంధ్ర - తాళ్లూరు: ఏరువాక పౌర్ణమితో రైతులు సుభిక్షంగా ఉండడం కొరకు సాగు పనులను ప్రారంభిస్తారని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని శివరామపురం గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా భూమిని దున్నే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం అడపదడపా వర్షాలు కురుస్తున్నాయని నేలను సాగు చేసి దుక్కులను దున్ని భూమిని సాగుకు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. తల్లి సాలు దున్నడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. దీనివల్ల లోపలి సారవంతమైన భూమి పైకి రావడం జరుగుతుందని, భూగర్భ జలాలు అభివృద్ధి జరిగే అవకాశం ఉందని, భూమిలోని సారవంతమైన మట్టి వర్షపు నీటికి కొట్టుకుపోకుండా కాపాడుతుందని ఇన్ని రకాల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - తాళ్లూరు : పొదిలి నుండి రాజంపల్లి, బొద్ది కూరపాడు, తూర్పు గంగవరం, తాళ్లూరు, ముండ్లమూరు, అద్దంకి మీదుగా విజయవాడకు బస్సు సౌకర్యం కల్పించాలని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ ను కోరారు. ఆదివారం పొదిలి బస్ స్టేషన్ నందు డిఎం ను కలసి కరోనాకు ముందు నడిపిన బస్సును మరలా పునరుద్ధరించి విజయవాడకు వెళ్లే ప్రయాణికుల బాధలు తీర్చాలని నాగంబొట్లవారిపాలెం సర్పంచ్ సిహెచ్ సుబ్బారావు, వెలుగు వారి పాలెం సర్పంచ్ ఏం బ్రహ్మారెడ్డి, బొద్ది కూరపాడు ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి తదితరులు డీఎంకు వినతి పత్రం అందించారు. అదేవిధంగా ఒంగోలు నుండి తూర్పు గంగవరం మీదుగా బొద్ది కూరపాడు ప్రయాణించే ఆర్టీసీ బస్సులు ప్రయాణ సమయాలను మార్చాలని వారు ఆయన కోరారు. దీనికి స్పందించిన డి ఎం మాట్లాడుతూ జూన్ 12వ తేదీ నుండి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యలపాలెం గ్రామ వాలంటీర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

34 మంది అవ్వ తాతలను నేత్ర శస్త్ర చికిత్సకు తరలింపు

విశాలాంధ్ర-పామూరు: వైయస్సార్ కంటి వెలుగులో భాగముగా శస్త్ర చికిత్సకు గుర్తించిన అవ్వ తాతలను 34 మందిని మండలం లోని బొట్లగూడూరు నుండి గుంటూరు శంకర నేత్రాలయమునకు ఆదివారం ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది బి. సృజన , శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ పోలె కోటేశ్వరరావు, సెక్రటేరియట్ ఏ. ఎన్. ఎంలు నీలం ప్రత్యుష, మేడబలిమి నారాయణమ్మ శ్రీరామ ధన్నమ్మ, ఆర్. శ్రీ దేవి. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్కవరంలో పర్యటించిన విజయనగరం జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తాళ్లూరు : విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదివారం మండలంలోని లక్కవరం గ్రామంలో పర్యటించారు. లక్కవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ తూము శివ శంకర్ రెడ్డి కుమారుడి వివాహం ఇటీవల జరిగింది. వివాహ మహోత్సవం అనంతరం శివశంకర్ రెడ్డి ఇంట్లో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ నాగలక్ష్మి హాజరై నూతన వధూవరులను రాకేష్ రెడ్డి, అశ్విని రెడ్డి లను ఆమె అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకుడు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర -టంగుటూరు : శాఖా గ్రంథాలయం టంగుటూరు లోని ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరములో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మొత్తం 15 మంది వారిచేత పుస్తకాలు చదివించి తదనంతరం వారికి కథలు చదివించి ఆ కథను చెప్పటం జరిగింది తదుపరి విద్యార్థిని విద్యార్థులు వారితో తల్లిదండ్రులు చెప్పిన కదలు వారితో చెప్పించటం తరువాత గ్రంథాలయంలో పుస్తక పరిచయ కార్యక్రమం జరిగింది.

రైతు సంఘం నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయండి

రైతులతో మాట్లాడుతున్న డి.శ్రీనివాసులు

విశాలాంధ్ర - పుల్లల చెరువు : పుల్లలచెరువు మండలంలోని కుందంపల్లె గ్రామంలో జూన్ 6వ తేదీన జరిగే రైతు సంఘం నియోజకవర్గ మహాసభను విజయ వంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవడ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి గురునాథం మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పుల్లలచెరువు మండలంలోని చిన్న కండలేరు, టీ5 కాలువ పనులు చేపట్టాలని, కాగితాలకే పరిమితం అయిందని, పనులు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని, త్రిపురాంతకం మండలంలోని సాగర్ కాలువ చివరి భూములకు నీరు అందించాలి అని, ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన బత్తాయి బొప్పాయి మామిడి తదితర ఉద్యానా పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి అని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతులకు నెలకు పదివేల రూపాయలకు పెన్షన్ ఇవ్వాలని, రైతులకు ఎరువులు పురుగు మందులు విత్తనాలు పూర్తి సబ్సిడీ ఇవ్వాలని పలు డిమాండ్లపై రైతు సమస్యల పట్ల మహాసభల ద్వారా సమస్యలు పరిష్కరిం చేందుకు రైతులందరూ పాల్గొనాలని కిటికీటి వానిపల్లి నాయుడుపాలెం పలు గ్రామాల్లో కరపత్రాలను రైతులకు పంచి వివరించి కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాసులు, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి కృష్ణ గౌడ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు గుంటూరు శ్రీను పారా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఆదివారం సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుమ్మడి విజయ్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్ లు పాల్గొన్నారు. ముందుగా మాచవరం గ్రామంలోని శ్రీ కాలభైరవ స్వామివారి దేవస్థానంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పవరపు వీరయ్య చౌదరి మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధాన ఆధారమైన మనదేశంలో రైతు సోదరులు కుటుంబ సమేతంగా అత్యానందంగా జరుపుకునే పండుగల్లో ఏరువాక పౌర్ణమి ఎంతో ముఖ్యమైనదన్నారు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు రైతులు కార్మికులు, కర్షకులు ఎంతో ఘనంగా నిర్వహించే పండుగ ఏరువాక కార్యక్రమమని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఏరు అంటే నాగలి అని, ఏరువాక అంటే దుక్కి ప్రారంభ దినమని పురాతనం నుంచి అర్థాలు ఉన్నాయన్నారు. నాగలని వ్యవసాయ పరికరాలని, ఎద్లని అలంకరించి పూజల నిర్వహించి పండుగలా చేసుకునే కార్యక్రమమే ఏరువాక పౌర్ణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సెల్వం, గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లం సురేంద్ర, ఉప్పుగుంటూరు వార్డు సభ్యులు కనగల శ్రీనివాసరావు, మెట్టు సుబ్బయ్య, ముప్పాళ్ళ గ్రామ పార్టీ నాయకులు కరణం అశోక్, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం నాగేశ్వరరావు, గోగినేని సుబ్బారావు, బెల్లం రామాంజనేయులు, గోగినేని వీరాంజ నేయులు, కోడెల సురేష్, బెల్లం సాయి బాబు, బెల్లం శ్రీనాథ్, బెల్లం రాహుల్, హుస్సేన్, చెరుకూరి రామకృష్ణ, బైరాగి, వీరాంజనేయులు, దాసరి హరిబాబు, రవి, గుమ్మడి వాసు, బాబురావు, కోటయ్య, దావీదు, పీకా రవి, సంజీవరావు, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదానికి బాధ్యతగా ప్రధాని రాజీనామా చేయాలి

- కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒరిస్సా ఘోర రైలు ప్రమాదంలో సుమారు 275 మంది మృతి చెందడం సుమారు 1200 మంది తీవ్ర గాయాలు పాలవటం అత్యంత బాధాకరమైన విషయం అని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం భద్రత రాహిత్యం వల్లే జరిగిందని దీనికి పూర్తి బాధ్యత ప్రధాని నరేంద్ర మోడీ వహించాలని. తక్షణమే రాజీనామా చేయాలని శ్రీపతి డిమాండ్ చేశారు. దేశ చరిత్రలోనే మూడు రైళ్లు గుద్దుకోవటం ప్రజల ఊహకు కూడా అందడం లేదని. దుష్టశక్తుల కుట్ర కోణం కూడా దాగి ఉందేమోనని అనుమానం వ్యక్తం చేశారు ఈ ఘటన పైన సుప్రీం కోర్ట్ న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 30 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి పది లక్షలు ఇవ్వాలని, మృతుల వివరాలు బాధితు వివరాలు తెలుసుకొని మన రాష్ట్రం వాళ్ళు ఉండుంటే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు 10 లక్షలు తీవ్రంగా గాయపడిన వారికి ఐదు లక్షలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముగిసిన సమ్మర్ క్యాంప్

కోచింగ్‌లో పాల్గొన్న క్రీడాకారులు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 1వ తేదీ మే 2023 నుండి 30 మే 2023 వరకు ట్రూ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారిచే నిర్వహించబడి ఉష గేమ్ సమ్మర్ క్యాంప్ క్లోజింగ్ సెర్మనీ కార్యక్రమం జూన్ 4వ తేదీ ఆదివారం రాత్రి ట్రూ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ సర్వీస్ డిపార్ట్మెంట్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంబంధించిన ప్రకాశం జిల్లా యూత్ సర్వీస్ డిపార్ట్మెంట్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ కమల్ స మరియు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి దిలీప్ కుమార్ మరియు ట్రూ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మరియు పర్వతారోహకుడు అయిన షేక్ హిమాంస మరియు కోచ్ వై సంతోష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ప్రకాశం జిల్లా యూత్ సర్వీస్ డిపార్ట్మెంట్ మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ కమల్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి దిలీప్ కుమార్ మాట్లాడుతూ శరీరానికి వ్యాయామం ఎంతో ముఖ్యమని అందులోనూ క్రమశిక్షణ కలిగిన వ్యాయామం విద్యార్థుల భవిష్యత్తుకు ఇంకా మంచిదని అలాంటి శిక్షణను అందిస్తున్న ట్రూ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పర్వతారోహకుడు షేక్ హిమాంస మాట్లాడుతూ తొందరగానే ప్రకాశం జిల్లాలోని మొట్టమొదటి ట్రెక్కింగ్ కంపెనీని తొందరలోనే మొదలు పెట్టబోతున్నామని తెలుపుతూ దానికి సంబం ధించిన లోగోను కూడా ఆవిష్కరించారు అలాగే (డీసె న్ డేన్స్ ఆఫ్ భగత్ సింగ్ ఐడియాలజీ) అనే ఒక ఎన్జీవో కూడా మొదలుపెట్టి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత శిక్షణ మరియు కొన్ని సేవా కార్యక్రమాలకు ఈ ఎన్జీవో ద్వారా చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా నారాయణ రెడ్డి జన్మదినం

విశాలాంధ్ర - సిఎస్‌పురం : వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ నాయకులు జన్మదిన వేడుకలు ఆదివారం బెంగుళూరులో ఘనంగా నిర్వహించారు. ముత్యాల నారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా బెంగళూరు లోని హెచ్ యస్ ఆర్ లేఔట్ ఉన్న సమర్థనం ట్రస్ట్‌లో వున్న అనాథ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అక్కడ వున్న అనాథ పిల్లల, వికలాంగులు, వృద్ధులకు కేక్ మంచి పెట్టరు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అయ్యలురివారి పల్లి సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణ రెడ్డి, సమర్ధనం ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- రేపల్లె : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రితిక్ సాయి అన్నారు. వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డీఎస్పీ మురళి కృష్ణ పాల్గొన్నారు. రితిక్ సాయి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు.

చీమకుర్తి మాజీ సర్పంచ్ భార్యజాలమ్మ మృతి

విశాలాంధ్ర- చీమకుర్తి : చీమకుర్తి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ స్వర్గీయ కట్టా గంగయ్య భార్య కట్టా జాలమ్మ (89)ఆదివారం నాడు మధ్యాహ్నం మృతి చెందినది వేసవి కాలం ఎండ వేడికి వడదెబ్బ తగిలి మృతి చెందినదని వారి కుమారులు తెలిపారు. చీమకుర్తి మున్సిప ల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య జాలమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు హోర్పించారు.

మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర- చీరాల : ప్రయణంలోనే ప్రాణాలు వదిలిన రైల్వే బాధితులకు ప్రభుత్వం రూ. 20 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. చీరాల పట్టణంలో ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదఘటనపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై నిరసన నిర్వహించారు. ఆయన మాట్లా దుతూ మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల న్నారు. క్షతగాత్రులకు ఐదు లక్షలు పరిహారం ఇవ్వాలని, ప్రమాదానికి కారణమైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని అన్నారు. బేషరతుగా రైల్వే మంత్రి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ రషీద్, సాధిక్, జిలాని, బాషా, మగ్బుల్, కాలేష, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన ప్రభుత్వాలు మనుగడ సాగించలేవు

టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : రైతు ప్రయోజ నాలను విస్మరించన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని కనిగిరి మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అన్నారు. వెనకబడ్డ ప్రాంతమైన కనిగిరికి తాగునీరు సాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టును, పీసీ పల్లె మండలంలో పాలేటిపల్లి రిజర్వాయర్ ను, ట్రిబుల్ ఐటీ, నిమ్జ్‌ను వైసీపీ ప్రభుత్వం విస్మరించి oదన్నారు. నిరాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతుందని, సైకో పాలనకు 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదివారం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీ నిమ్మచెట్లపల్లి గ్రామంలో ట్రాక్టర్‌తో పొలము దున్ని ఏరువాకను ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు, సిరి సంపదలతో రైతన్నలు బాగుండాలని నియోజకవర్గ ప్రజలకు ఏరువాక పౌర్ణమి శు భాకాంక్షలు ఉగ్ర నర సింహారెడ్డి తెలియజేశారు. ముందుగా వగ్గంపల్లి నుంచి ఎడ్లబండి ఎక్కి ర్యాలీ చేసిన ఉగ్ర నరసింహారెడ్డి కినిమ్మచెట్లపల్లిలో మహిళలు హారతి తో స్వాగతం పలికారు. పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరగా కండువాలు కప్పి సాదరముగా ఉగ్ర నరసింహ రెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, తెలుగు యువత నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు యాదవ్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, యారవ ప్రసాదరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు ఇంద్ర భూపాల్ రెడ్డి, హనుమంతుని పాడు, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వగ్గంపల్లి ఏరువాకలో ఇంద్ర

విశాలాంధ్ర -వెలిగండ్ల: కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గంపల్లి గ్రామంలో ఏరువాక ఆదివారం తెలుగుదేశం ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ క్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు ఏరువాక ప్రారంభమైందని రైతే రాజు రైతు సుభిక్షంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు నేడు రైతు పరిస్థితి అధ్వానంగా తయారైందని ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమై చేతల్లో శూన్యం చూపిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 52 ను వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ నాయక్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చక్రి నాయక్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు డాక్టర్ బాలాజీ నాయక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు నాయక్ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె బాలనాయక్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా లోని యర్రగొండపాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బంజారా సోదరులందరూ కలిసికట్టుగా ఉండాలని కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించగలమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అన్ని రాష్ట్రాలలో ఉందని ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రతి జిల్లాలో రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ మండల కమిటీ తండాల కమిటీ ఉందన్నారు. ప్రకాశం జిల్లాలో కొత్తగా ఏర్పడిన కమిటీ బంజారాలకు ఎక్కడైనా అన్యాయం జరుగుతే న్యాయం చేకూర్చాలని ఆయన కమిటీ సభ్యులకు తెలిపారు. చక్రి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే గిరిజనులు ఆర్థికంగా రాజకీయంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో ఉన్నారని కానీ రాష్ట్ర ప్రభుత్వం 52వ జీఓ నెంబర్ తీసుకువచ్చి గిరిజనుల నడ్డి విరిచే విధంగా ప్రయత్నం చేస్తుందని ఇలాంటి సమయంలో అందరం కలిసికట్టుగా ఉండాలని ఒకే నిర్ణయంపై ప్రయాణించాలని ఆయన అన్నారు. డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ యర్రగొండపాలెం లో అనేక తండాలు ఉన్నాయని తండాలలో తిరిగి ఎక్కడైనా మౌలిక వసతులు లేకపోతే ఆ వస్తువులను కల్పించే విధంగా జిల్లా కమిటీ పని చేయాలని ఆయన కోరారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 52 జీఓ వలన గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందని జీఓ రద్దు చేసే వెలుగు కచ్చితంగా ప్రతి గిరిజనుడు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం.మంత్రు నాయక్, అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు నాయక్, కార్యదర్శి బద్దె నాయక్,ప్రధాన కార్యదర్శి డి.గోపాల్ నాయక్,కోశాధికారి ఆర్ .బాలు నాయక్,యూత్ ప్రెసిడెంట్ ఆర్.బద్దు నాయక్ పాల్గొన్నారు.

వగ్గంపల్లి ఏరువాకలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గం పామూరు మండల పరిధిలోని వగ్గంపల్లి గ్రామంలో ఏరువాక ఆదివారం తెలుగుదేశం ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హను మంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు ఏరువాక ప్రారంభ మైందని రైతే రాజు రైతు సుభిక్షంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.అలానే నేడు రైతు పరిస్థితి అధ్వానంగా తయారైందని ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమై చేతల్లో శూన్యం చూపిస్తున్నారని తిరుపతిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,కూరాకు బాల నారాయణ, ఎర్రయ్య, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-గిద్దలూరు: మండలంలోని తాళ్లపల్లె గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ శహ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ రైతు సోదరులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ,దేశానికీ వెన్నుముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, అయితే ప్రస్తుతం ఏపీలో ఏ ఒక్క రైతు సంతోషంగా లేదని, రైతు పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి వైసీపీ పాలనలో రైతు అప్పులతో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని,కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండవ స్థానంలో ఉన్నామన్నారు. రైతులకు సంక్షేమం చేస్తామని చెప్పిన వైసీపీ పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని,ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగింది ఏమి లేదని, రైతు భరోసా పేరుతో రైతులను దగా చేశారన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరి తాళ్లు బిగించాడని, వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. నాడు చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేయటం జరిగిందని, వ్యవసాయ రంగంలో సగటున 11 శాతం వృద్ధి రేటు సాధించటం జరిగిందని, పట్టిసీమ ద్వారా గోదావరి - కృష్ణా నదులను అనుసంధానం చేయటం జరిగిందని, చిన్న, సన్నకారు రైతులకు 90%, ఎస్సి, ఎస్టీలకు 100% సబ్సిడీతో డ్రిప్, స్ప్రింకర్లను అందించారని, రైతు రథం ద్వారా ట్రాక్టర్లు పంపిణీ, పెట్టుబడి సహాయ నిధి నుండి గిట్టుబాటు ధరల వరకు తెలుగుదేశం రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.. రైతు రాజ్యమే సంకల్పంగా, అన్నదాతకు అండగా టీడీపీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పాలన సాగుతుందని సూచిస్తూ "అన్నదాత పథకం" ప్రకటించారని బక్కచిక్కిన రైతాంగాన్ని బలోపేతం చేయటమే లక్ష్యంగా ప్రతీ రైతుకు ప్రతీ యేటా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించనుందని,రైతుల సంక్షేమం,లాభసాటి వ్యవసాయం తెలుగుదేశంతోనే సాధ్యమని,రానున్న ఎన్నికల్లో రైతాంగ సోదతులంతా తెలుగుదేశానికి పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసింహులు,కంచర్ల కిరణ్ గౌడ్,పఠాన్ హుస్సేన్ ఖాన్,గజ్జ పెద్దన్న, పసుపుల పోలిరెడ్డి,గుడిమెల్ల వెంకటేశ్వర్లు,మేకల చెంచయ్య షేక్ బాషా వడగరాజు చెంచయ్య ఉపాధ్యక్షుడు షేక్ షేక్షావలి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, క్లస్టర్ ఇంచార్జ్ బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, వేములపాడు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి,ముండ్లపాడు మాజీ సర్పంచ్ కడియం శేషగిరి,కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్,బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్,పాలుగుళ్ల చిన్న శ్రీనివాస రెడ్డి,గిద్దలూరు పట్టణ ప్రధాన కార్యదర్శి పందిటీ రజని బాబు,గండికోట మాజీ సర్పంచ్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మల్లికార్జున, మునయ్య,వెంకటయ్య, చెన్నరాయుడు, వెంకటసుబ్బయ్య, సుబ్బారావు,విజయరాజు, వీరారెడ్డి, కంభం మండల పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు గోన చెన్న కేశవులు,కంభం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లికార్జున,నంది శ్రీనివాసులు,గౌడి ఓబులరెడ్డి, బాబాయ్,గంట కృష్ణారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బిజ్జంరవీంద్రారెడ్డి,నియోజకవర్గ ఎస్సి అధ్యక్షులు గుర్రం దానియేలు పాల్గొన్నారు.